

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు : 04


# ప్రతి ఇంట ఒక మహిళా ఎంటర్ప్రెన్యూర్ ఉండాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- మహిళా సంఘాల సభ్యులకు రూ.130 కోట్ల రుణాల చెక్కులు అందజేత- 25మంది స్వయం సహాక సంఘాల సభ్యులకు ర్యాపిడో ఈబైక్ లు అందజేత- ఒక్కో బైక్ రూ.1.22లక్షలు.. సబ్సిడీ, ఈఎంఐ సౌకర్యంతో అందజేత
- ఈ ప్రభుత్వం మహిళా పక్షాపాతిగా ఎప్పుడూ ఉంటుంది..ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా





మహిళలకు బైకులు అందజేస్తున్న దృశ్యం ,కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా, ఎంఎల్ఎ దగ్గుపాటి

**అనంతపురం, నవంబర్ 24, ప్రభాతవార్త**

ప్రతి ఇంట ఒక మహిళ ఎంటర్ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. అందుకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. అనంతపురం నగరంలో మహిళా సంఘాల సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, మెప్మా అధికారులు, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని 846 సంఘాలకు 126.46 కోట్ల రూపాయల మెగా చెక్కులను అందజేశారు. అలాగే స్వయం సహాయక స్వయం ఉపాధి పథకం కింద ఒక్కో సభ్యురాలకు రెండు లక్షల చొప్పున 102 మందికి కోటి 33 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి కింద 879 మందికి 2.02 కోట్ల రూపాయల మెగా చెక్కును అందజేశారు. అనంతరం 25 మంది స్వయం సహాయక సభ్యులకు 25 రాపిడో ఈ బైకులను అందజేశారు. ఇందులో ఒక్కో బైక్ రూ. 1,22,500 కాగా ప్రభుత్వ సబ్సిడీతో పాటు ఈఎంఐ సౌకర్యం కల్పించి మహిళా సంఘాల సభ్యులకు వీటిని అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మహిళల సొంతంగా తమ కాళ్ల మీద నిలబడాలని ప్రభుత్వం ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ర్యాపిడో ఈ బైక్ ల ద్వారా వారు స్వయం ఉపాధి పొందుతారన్నారు. ఒక మహిళ సొంతంగా ఉపాధి పొందడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పటికీ మహిళా పక్షపాతిగా ఉంటుందని..మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశం అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, మెప్మా పిడి విశ్వజ్యోతి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, బెస్త పవన్ కుమార్, బొమ్మినేని శివ, కార్పొరేటర్ బాలాంజనేయులు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, నెట్టెం బాలకృష్ణ, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఏఈతో వినియోగదారుల బేజారు..!

- సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం - ఇబ్బందులు ఎదురుకుంటున్న వినియోగదారులు





పాత విద్యుత్ కార్యాలయం వద్ద నిరుపయోగంగా పడి ఉన్న ట్రాన్స్ఫార్మర్లు ,ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం కట్టిన దిమ్మె

**గుంతకల్లు, నవంబర్ 24 ప్రభాతవార్త**

విద్యుత్ శాఖలోని డి2 సెక్షన్లో ఏఈగా పనిచేస్తున్న రఘునాథ్ నిర్లక్ష్య వైఖరితో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపకపోవడంతో వినియోగదారులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, మోదీనాబాద్, హంపయ్య కాలనీ, సిఐటియు కాలనీ, రామిరెడ్డి కాలనీ, హనుమాన్ సర్కిల్ తదితర ప్రాంతాలు డి2 పరిధిలోకి వస్తాయి. హౌసింగ్ బోర్డు కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో అదనపు డీపీలు ఏర్పాటు చేయకపోవడంతో ఓవర్ లోడ్ కారణంగా పలు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం 24 గంటల్లోపు వాటిని రీప్లేస్మెంట్ చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాల్సి ఉంది. అయితే ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినా సరైన సమయంలో స్పందించడంలేదనే విమర్శలు ఉన్నాయి. పాత విద్యుత్ కార్యాలయంలోని డి2 సెక్షన్ కార్యాలయం ముందు 4 ట్రాన్స్ఫార్మర్లు నిరుపయోగంగా దర్శనమివ్వడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం. అలాగే దాదాపు 8 నుండి 10 డమ్మీ ట్రాన్స్ఫార్మర్లు ఆయన పరిధిలో ఉన్నట్లు సమాచారం. వాటిని మార్చమని విన్నవించినా పట్టించుకోలేదని వినియోగదారులు చెబుతున్నారు. అంతేకాకుండా డబ్బులు చెల్లించినా ఎస్టిమేషన్లు వేయడానికి రెండు మూడు నెలలు సమయం తీసుకుంటున్నారని, ఎస్టిమేషన్లు వేసిన తరువాత కూడా కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు 10 నుండి 15 ఎస్టిమేషన్లు ఇప్పటికీ నెలలు తరబడి పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. సాధారణంగా ఏదైనా ఎస్టిమేషన్ను 30 రోజుల లోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. సిఐటియు కాలనీలో డ్యామేజ్ అయిన కేబుల్ను మార్చలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇదేమిటని వినియోగదారులు ప్రశ్నిస్తే గుత్తేదారుల మీద నెట్టేస్తూ కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే చేసిన పనులకు సమయానికి బిల్లులు పెట్టకపోవడం వల్లే గుత్తేదారులు పనులు చేయడానికి సముఖత చూపడంలేదని సమాచారం. అంతేకాకుండా ఆయన పరిధిలో జేఎల్ఎం, లైన్ మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, ఫోల్ టు ఫోల్ల్ కార్మికులు మొత్తం 15 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. చార్ట్ ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్లు నైట్ డ్యూటీలు వేస్తూ కొంతమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా కార్యాలయానికి కూడా సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి ఏఈపై చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

**వివరణ :**

ఈ విషయంపై ప్రభాతవార్త ఏఈ రఘునాథ్ను వివరణ కోరగా పెండింగ్లో ఉన్న ఎస్టిమేషన్లను క్రమంగా పూర్తి చేస్తూ వస్తున్నామన్నారు. నాలుగు ట్రాన్స్ఫార్మర్లలో ఒకటి మాత్రమే కాలిపోయిందని, దానికి మరమ్మతులు చేయిస్తామని వివరించారు.

# సత్యసాయిబాబా ఆశీస్సులతో పుట్టపర్తిలో ఘనంగా 100వ జయంతి వేడుకలు

- పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం అయ్యేందుకు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సాయి భక్తులకు పిలుపు - పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం , నవంబర్ 24, (ప్రభాతవార్త బ్యూరో)**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో శత జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి దిగ్విజయంగా పూర్తి చేశామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు దిగ్విజయం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి , సత్యసాయి ట్రస్ట్ సభ్యులకు మీడియా ప్రతినిధులకు సత్య సాయి కోట్లాదిమంది భక్తులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డి తో కలిసి సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అనంతపురం లోని పి వీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ప్రత్యేక కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పుట్టపర్తి నియోజకవర్గం తొలి మహిళా ఎమ్మెల్యేగా సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాబా ఆశీస్సుల వల్లనే పెద్ద జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకొని ఎంతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు , సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జె రత్నాకర్తోపాటు ట్రస్ట్సభ్యులు,రాష్ట్ర యంత్రాంగానికి,జిల్లా యంత్రాంగానికి ,సత్యసాయి భక్తులకు, మీడియా ప్రతినిధులకు ,ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నానని ఆమెచెప్పారు.అదేవిధంగా ఈ శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మికకేంద్ర అభివృద్ధిలో సత్యసాయి సాయి భక్తులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే



మాట్లాడుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.ప్రపంచకోట్లాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమై నిన్నటిదినంతో ఎంతో దిగ్విజయంగా పూర్తయ్యాయి. పుట్టపర్తి లో జరిగిన ఈ శత జయంతి ఈ వేడుకలకు విచ్చేసిన దేశ విదేశాలకు చెందిన వీఐపీలు ప్రముఖులు , సత్య సాయి భక్తులకు సత్యసాయి సేవాదళ్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పుట్టపర్తికి విచ్చేసిన మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ,ఉపరాష్ట్రపతి రాధా కృష్ణన్ ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,ప్రధాని నరేంద్ర మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ గవాయ్, ఎన్.వి రమణ, సుబ్రమణియం, త్రిపుర ఒడిస్సా ఉత్తరప్రదేశ్ మేఘాలయ గవర్నర్లు,కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ , పీయూష్ గోయల్ ,రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి, భూపతి రాజు శ్రీనివాస్వర్మ ,లోకనాథ్ మురుగన్, తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్రెడ్డి,మ హారాష్ట్ర ముఖ్యమంత్రి పద్న వీస్ ,మాజీ సీఎం అశోక్ చౌ హాన్ ,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడ ుకల ఘనంగా నిర్వహించడా నికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్ర మం త్రుల కమిటీ పయ్యావుల కేశవ్ అనగాని సత్యప్రసాద్ సత్య కుమార్ సవితమ్మ కందుల దుర్గేష్ ఆనం రామనారాయణ రెడ్డి తోపాటు బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర యంత్రాంగం తో పాటు జిల్లా యంత్రాంగం కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో రెవెన్యూ ,పోలీస్ ,మున్సి పాలిటీ, పంచా యతీరాజ్ ,విద్యుత్ ,ఆర్ అండ్ బి, ఆర్ డబ్లూ ఎస్, వ్యవసాయ శాఖ , ఇరిగేషన్ ,పర్యాటక శాఖ ,సమాచార శాఖ , ఆర్టీసీ ,ట్రా న్స్ పోర్టు,పోస్టల్ ,రైల్వే తో పాటు ఇతర శాఖల అధికారులు, సత్యసాయి ట్రస్ట్ సహకారంతో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, నిమిస్ పాండే , చక్రపాణి ,సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఈ వేడుకల్లో భాగస్వాములైన సత్యసాయి సేవాదళ్ సభ్యులకు ,ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులకు శతజ యంతోత్స వాలు అత్యంత దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన సత్యసాయి భక్తులకు ,పుట్టపర్తి ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాటా ్లడుతూ కోట్లాది ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఎంత ఘనంగా ప్రారంభమై ఎంతో దిగ్విజయంగా ముగిశాయని తెలిపారు. ఈ శత జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించేలా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే స్పందించి సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండు గగా నిర్వహించడానికి ఉత్తర్వులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్యసాయి ఆశీస్సులతో పుట్టపర్తిలో శతజయంతి ఉత్సవాలకు దేశ విదేశాల నుంచి వివిఐపీలు వీఐపీలు ప్రముఖులు ఇక్కడికి విచ్చేసి శతజయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. ఇక్కడికి విచ్చేసిన సత్యసాయి భక్తులకు ప్రముఖులకు మీడియా ప్రతినిధులకు రాష్ట్ర యంత్రాంగానికి జిల్లా యంత్రాంగానికి , డీఐజీ సీమోషి ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో అన్ని శాఖలు భాగస్వాములై అహర్నిశలు కృషిచేసిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ తో పాటు మిగతా సభ్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సమరానికి సన్నాహాలు జోరు

## రాజకీయంగా వైసీపీ టీడీపీ మధ్య టఫ్ ఫైట్

**రొళ్ల నవంబర్ 24 ప్రభాతవార్త:**





స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇరు పార్టీల సన్నాహాలు జోరందుకున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికల కౌంట్ డౌన్ ప్రారంభమైంది. గ్రామపంచాయతీ, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ గడువులు దగ్గరపడుతుండటంతో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం బరిలోకి దిగింది. రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వం చివరి దశలో ఉండగా, నోటిఫికేషన్ విడుదలకు ఎస్ఈసీ ముసాయిదా ప్రణాళిక సిద్ధంచేస్తోంది. ఈనేపథ్యంలో కూటమి, వైసీపీల మధ్య రాజకీయ వేడి పెరగనుంది. ఎన్నికలపై మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలకు ఎన్నికల సంఘం లేఖలురాసి అన్ని నియోజకవర్గాల్లోని ఓటర్ల జాబితాను సేకరించినట్లు సమాచారం. ఓటర్లజాబితాను సిద్ధం చేసే పనిలో ఎన్నికల సంఘం బిజీగాఉంది. రిజర్వేషన్ల ఖరారు తర్వాత నోటిఫికేషన్ ఇచ్చే యోచనలో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఇప్పటికే పార్టీ క్యాడర్ ను రాజకీయ పార్టీలు సిద్ధం చేస్తున్నాయి. ఎన్నికల నిర్వహణకోసం ఉన్న బ్యాలెట్ బాక్సులు అదనంగా కావాల్సిన బ్యాలెట్ బాక్సులు లెక్కించే పనిలో ఎన్నికల సంఘం అధికారులున్నారు. రాజకీయంగా వైసీపీ టీడీపీ మధ్య టఫ్ ఫైట్ స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీల బలాబలాల పరీక్షగా నిలువబోతున్నాయి. కూటమి ప్రభుత్వ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇటీవల కడప జిల్లా పర్యటన సందర్భంగా జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో " 1లవాలని నాయకులకు, కార్యకర్తలకు బలంగా నూరి పోశారు.అటు వైసీపీ కూడా పంచాయతీ ఎన్నికల్లో తన బలాన్ని నిరూపించుకోవడానికి సిద్ధమవుతోంది.వైసీపీ గ్రామస్థాయిలో బలమైన క్యాడర్పై ఆధారపడే యోచన లో ఉంది.వైసీపీ ఇప్పటికే ప్రతి మండల, గ్రామ స్థాయి కమిటీలను యాక్టివ్ చేస్తోంది.20192024 కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎన్నికల్లో ఆయుధంగా మార్చే ప్రయత్నం వైసిపి చేస్తోంది. గ్రామ సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల పని తీరును ప్రజల్లో హైలైట్ చేయాలనే యోచనలో ఉంది. పంచాయతీ, మండల స్థాయిలో గత ఎన్నికల్లో సాధించిన భారీ విజయాన్ని పునరావృతం చేయాలనే లక్షం వైసీపీ పెట్టుకుంది. ప్రత్యేకంగా రాబోయే ఎన్నికలు వైసీపీకి ప్రతిష్టాత్మకమైనవి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన దెబ్బను స్థానిక ఎన్నికల్లో అడ్డుకోవాలనే ఆలోచన ఆ పార్టీ యోచిస్తోంది.టీడీపీ దూకుడు చంద్రబాబు ప్రత్యక్ష మానిటరింగ్ 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన టిడిపి, ఇప్పుడు గ్రామస్థాయిలో సంస్థాగత బలం పెంచుకుంది.ప్రతి పంచాయతీలో గెలుపు సాధించేందుకు ఫోకస్ టీములు" ఏర్పాటు చేస్తోంది. శాసనసభ్యులకు, నియోజకవర్గ ఇన్చార్జ్లకు చంద్రబాబు నాయుడు స్పష్టమైన టార్గెట్లు ఇస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవకతవకలను టిడిపి ప్రధాన ఎన్నికల అజెండాగా మార్చే ప్రయత్నం చేయడానికి యోచిస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు స్వయంగా స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమని ఎమ్మెల్యేలకు ఇప్పటికే సందేశం ఇచ్చారు.పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలు రొళ్ల మండలంలో పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలు ఇలా.. రత్నగిరి3,717 , ఎం.రాయపురం3,553,హులి కుంట1,908 ,వట్టే బెట్ట2129 ,బిజీ హళ్లి3,310 ,మల్లీనా మడుగు2,747,కాకి2,830, దొడ్డే రి3,026 ,గుడ్డ గురికి2,152 ,రొళ్ల5,122, మండల వ్యాప్తంగా 30,000 వేలకు పైగా ఓటర్లు ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొస్తుంది? రిజర్వేషన్ల ఖరారవగానే డిసెంబర్ చివరి వారం జనవరి మొదటి వారంలోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశముందని ఎస్ఈసీ వర్గాలు సూచిస్తున్నాయి. అంతేకాక, ఒకేసారి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ ఎన్నికలు చేసే అవకాశం కూడా పరిశీలనలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోయే జిల్లా రాజకీయాల దిశను సూచించే కీలక సమరం కానున్నాయి. గతంలో భారీ విజయం సాధించిన వైసీపీ, ఇప్పుడు అధికారంలో ఉన్న టిడిపి మధ్య ఈసారి పోరు మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

# ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్ర అభివృద్ధిపై డీపీఆర్ ప్రాజెక్టు తయారు చేయండి

- జిల్లా కలెక్టర్కు సూచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- పుట్టపర్తి,కొత్త చెరువు,బుక్క పట్నం మండలాలను కలుపుతూ రింగ్రోడ్డుకు ప్రతిపాదనలకు సీఎం గ్రీన్ సిగ్నల్ - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి

**అనంతపురం, నవంబర్ 24,( ప్రభాతవార్త బ్యూరో)**



పాత్రికేయుల సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని తీర్చిదిద్దాలని ఆలోచనతో కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సత్య సాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమై దిగ్విజయంగా పూర్తయినందుకు అనంతపురం లోని పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయని, ఈ వేడుకలు ఎంతో దిగ్విజయంగా పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పుట్టపర్తికి విచ్చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుట్టపర్తిని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు పుట్టపర్తి బుక్కపట్నం ,కొత్తచెరువు మండలాలను కలుపుతూ ఒక రింగ్ రోడ్డు నిర్మాణం తో పాటు బుక్కపట్నం చెరువులో బోటింగ్ ,సత్యసాయి బాబా విగ్రహం ఏర్పాటు ,టూరిజం గెస్ట్ హౌస్ లు కల్పిస్తూ ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఒక డి పి ఆర్ ప్రాజెక్టు తయారు చేయాలని శతజయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా ఎయిర్ పోర్టులో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులో పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తయారుచేసి దేశంలో ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. శతజయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ప్రధాని తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రిలతోపాటు మహారాష్ట్ర సీఎం వివిధ రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర మంత్రులు ప్రధాన న్యాయమూర్తులు వివిధ ప్రముఖులు , సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులకు, సత్యసాయి భక్తులకు , సత్య సాయి సేవా సభ్యులకు ,ఇక్కడికి విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను దిగ్విజయంగా ఎంతో ప్రశాంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు రాష్ట్ర మంత్రుల కమిటీకి రాష్ట్ర యంత్రంగానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తోపాటు ఇందులో పాలుపంచుకున్న అన్ని శాఖల అధికారులకు సత్యసాయి భక్తులకు మీడియా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా మన రాయదుర్గం

## ఫలించిన ఎమ్మెల్యే కాలవ ప్రయత్నం

**అనంతపురం నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

రాయదుర్గం మున్సిపాలిటీకి గ్రేడ్ వన్ హోదా కల్పించాలన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రయత్నం ఫలించింది. రాష్ట్ర మున్సిపల్ పాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెల్లడించింది. దాంతో ఇప్పటి వరకు గ్రేడ్ 2 జాబితాలో ఉన్న రాయదుర్గం ఇకమీదట గ్రేడ్ వన్ మున్సిపాలిటీ జాబితాలో చేరింది. రాయదుర్గం మున్సిపాలిటీ వార్షిక ఆదాయం, పట్టణ విస్తీర్ణం, జనాభా తదితర అంశాల ఆధారంగా మున్సిపాలిటీకి గ్రేడ్ 1 గా గుర్తింపు లభించింది. మున్సిపాలిటీ అప్ గ్రేడ్ కోసం ఈ ఏడాది అక్టోబర్ 22న స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంతో పాటు అవసరమైన ఇతర వివరాలతో ఆ శాఖ ఉన్నతాధికారులకు ఉత్తరం పంపారు. అనంతరం విజయవాడలో ఉన్నతాధికారులను కలసి గ్రేడ్ వన్ కోసం ప్రయత్నాలు కొనసాగించారు. ఉన్నతీకరణకు అవసరమైన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా మారడంతో కేంద్రం నుంచి మున్సిపల్ పట్టణ మౌలిక సదుపాయాల కల్పన పథకంతో పాటు అమృత్ ద్వారా నిధుల సమీకరణకు ఆస్కారం ఏర్పడుతుంది. మున్సిపల్ అధికారుల హోదాలు కూడా పెరగనున్నాయి.

02ATP27_02ATP27.qxd 24-11-2025 PM 11:23 Page 1



## సామాజిక తనిఖీ బృందాలకు సహకరించండి

డి.హిరెహాళ్ నవంబరు 24 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో దాస్ నాయక్

సామాజిక తనిఖీ బంధాల సభ్యులకు ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కూలీలు సహకరించాలని ఎంపీడీవో దాస్ నాయక్ తెలిపారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఏపీవో సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సిబ్బంది, క్షేత్ర సహాయకులు, సామాజిక తనిఖీ బృందాల సభ్యుల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. సామాజిక తనిఖీల బృందం సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా క్షేత్రస్థాయిలో వారి తనిఖీలకు అందరూ బాధ్యత తీసుకొని సహకరిస్తూ తనిఖీలు సాఫీగా కొనసాగేలా సహకరించాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని 16 పంచాయతీల్లో 202425 సంవత్సరాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఎస్ఎస్ ఎ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం కు వెచ్చించిన నిధుల కు సంబంధించిన సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ కౌసల్య కు అభినందనలు వెల్లువ

గుమ్మఘట్ట నవంబర్ 24 ప్రభాతవార్త


టీచర్ కౌసల్య గంగాధర్ ను సన్మానిస్తున్న దృశ్యాలు



మండల పరిధిలోని పైదొడ్డి గ్రామంలో టీచర్ గా పనిచేస్తున్న కౌసల్యను సోమవారం తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు కలిసి పైదొడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కౌసల్య టీచర్ను శాలువా కప్పి అభినందించారు ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ నాయకులు టీచర్ ను సన్మానించడం అభినందనీయమని మండల కన్వీనర్ కాలవ సన్నన్న పేర్కొన్నారు ఈ విధంగా ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులుగా మండలంలోని మంచి ఉపాధ్యాయులుగా పేరు పొందాలని ఆకాంక్షించారు అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ పై దొడ్డి గ్రామంలోని పాఠశాల నందు కౌసల్య విద్యా బోధనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కురిపించిన ప్రశంసలు అభినందనీయమని శాలువా కప్పి టీచర్ ను తన భర్త టీచర్ ధనుంజయను కూడా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కాల్వ సన్నన్న ,ఎంఈఓ సోమశేఖర్,ఆర్ కొత్తపల్లి టీచర్ ధనుంజయ,ఎంఆర్సి సిబ్బంది, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో రైతును ఆదుకోవడమే లక్ష్యంగా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తాం ఏడిఏ ఎల్లప్ప

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త


చాపిరి రైతు సేవ కేంద్రంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

రాబోయే కాలంలో రైతులను ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని కళ్యాణదుర్గం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏ డి ఏ) ఎల్లప్ప పేర్కొన్నారు ఆయన రూరల్ మండల పరిధిలోని చాపిరి రైతు సేవా కేంద్రం నందు సోమవారం నిర్వహించిన రైతులతో సమావేశంలో పాల్గొన్నారు రైతన్న మీకోసం కార్యక్రమం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేయుట గురించి వివరించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, పాడి రైతులకు అండ, పెట్టుబడును పరిశ్రమలు ఇలా మన రాష్ట్రానికి మన ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేస్తూ ఇంటింటా సర్వేను ప్రారంభించారు. సర్వేలో భాగంగా రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నిటినీ వివరించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత పథకాన్ని సక్సెస్ ఫుల్ గా రైతులు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి మార్కెట్ యార్డ్ కోఆర్డినేటర్ రామ్మోహన్ చౌదరి కృషి విజ్ఞాన్ కేంద్ర సైంటిస్ట్ శశికళ కళ్యాణదుర్గం మండల వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ ఎంపిఇఓ నవనిత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కే టి ఎస్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్. సి. సి. రైజింగ్ డే వేడుకలు

రాయదుర్గం రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త


రైజింగ్ వేడుకల్లో పాల్గొన్న ఎన్సిసి క్యాడెట్లు

రాయదుర్గం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ స్థాపనా దినోత్సవాన్ని శ్రద్ధాభిమానాలతో, దేశభక్తి శోభతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్. సి. సి. క్యాడెట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో ఎన్. సి. సి.క్యాడెట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసులును వేదిక కు బ్యాండ్ బృందంతో ఘనంగా స్వాగతించారు. అనంతరం క్యాడెట్లు పథకబద్ధమైన మార్చ్ పాస్ట్తో ఎన్. సి. సి క్రమశిక్షణను ప్రతిబింబించారు.ప్రిన్సిపాల్ కళాశాల ప్రాంగణంలో ఎన్. సి. సి. జెండాను ఆవిష్కరించారు. క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించి, అనంతరం ఎన్సిసి సాంగ్ను శ్రద్ధగా గానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎన్. సి. సి.లో పాల్గొనే విద్యార్థులకు ప్రభుత్వ,రక్షణ రంగం, ఉన్నత విద్యా అవకాశాలు మెరుగ్గా ఉంటాయని,ఎన్. సి. సి. క్యాడెట్లలో ఉన్న క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు ఇతర విద్యార్థులకు ఆదర్శమనీ, విద్యార్థులు ఈ లక్షణాలను తమ జీవితాల్లో అలవర్చుకుంటే భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుంది అని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు, ఎన్. సి. సి. అధికారులు క్యాడెట్లను అభినందించారు. దేశభక్తి వాతావరణంలో జరిగిన ఈ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న వారిలో దేశ సేవ పట్ల కొత్త స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల

## రైతన్నను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం:

### వైసీపీరైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కంబదూరులో వైసిపీ నిరసన


నిరసన తెలుపుతున్న వైసిపీ నాయకులు

కంబదూరు, నవంబర్ 24, ప్రభాతవార్త

రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్ ఆర్ సీపీ నాయకులు మండిపడ్డారు. వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాలతో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కంబదూరు మండల కేంద్రంలోని


తహశీల్దార్ బాలకిషన్ కు వైసిపీ నాయకులు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

తహశీల్దార్ కార్యాలయం ఎదుట వైసీపీ నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ లో తహశీల్దార్ బాలకిషన్ కు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు జరిగిందని, ప్రస్తుత సీఎం చంద్రబాబు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వరి, వేరుశెనగ, మొక్క జొన్న, అరటి, కంది వంటి పంటలకు మార్కెట్లో పడిపోతున్న ధరల కారణంగా రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంలో రైతు కష్టానికి తగ్గ ప్రతిఫలం అందడం లేదని, ప్రభుత్వం రైతులకు మద్దతు ధరలు పెంచి తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసిపీ నాయకులు డిమాండ్ చేశారు. కంబదూరు మండలంలో పలు పంటలను సాగు చేస్తున్న రైతన్నలు సరైన వర్షాలు లేక పెట్టుబడి కూడా చేతికందకపోవడంతో అప్పుల పాలవుతున్నారని తెలియజేశారు. రైతుల పంటలకు సరైన ధరలు కల్పించేలా ప్రభుత్వం ముందుకు రావాలని లేని పక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ గుద్దెళ్ల నాగరాజు, వైఎస్ ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మారాయుడు, ఎంపీపీ తనయుడు భీమేష్, మండల కన్వీనర్ హనుమంత రాయుడు, పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప ,జిల్లా బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, మాజీ సర్పంచ్ ఆదేప్ప, సీనియర్ నాయకులు నూతిమడుగు రామ్మోహన్,లింగమూర్తి, రామస్వామి,మల్లికార్జున,కో ఆప్షన్ నెంబర్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి రాజు , గోపి ,తాలూకా మైనార్టీ అధ్యక్షులు దాదు, శివప్రసాద్, వెంకటేశులు, ఈడిగా మారుతి తదితర వైసిపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి పత్రం


వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త

రైతులకు పండిన పంటకు గిట్టుబాటు ధర అందించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు రైతు విభాగం ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల తహసిల్దార్కు వినతిపత్రం అందించిన మండల పార్టీ కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి తాలూకా రైతు సంఘం విభాగం అధ్యక్షులు అభిలాష్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు తిమ్మారెడ్డి, వైసీపీ నాయకులువైయస్ జగన్ పిలుపుమేరకు మాజీ ఎంపీ పీఏసీ సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య గారి ఆదేశాల మేరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం వైసిపి రైతు సంఘం అనుబంధవిభాగం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి తాలూకా రైతు సంఘం అధ్యక్షులు అభిలాష్ రెడ్డి, వైసిపీ నాయకులు కలిసి కూటమి ప్రభుత్వానికి తహసిల్దార్ ద్వారా వినతిపత్రం అందజేయడం జరిగింది. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు రైతుల పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతులకు సరైన సమయంలో ఎరువులు యూరియా అందించడం లేదని, రైతులకు ఇన్సూరెన్స్ 0 వడ్డీలు ఇవ్వడం లేదని, ఇన్సురెన్సులు ఇన్పుట్ సబ్సిడీలు రైతులకు కల్పించడం లేదని, అన్ని విషయాలలో రైతులకు అందించాల్సిన విత్తనాలు ఎరువులు గ్రాఫ్ ఇన్సూరెన్సులు ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని కచ్చితంగా వీటన్నిటి పైన శ్రద్ధ చూపి రైతులకు సరైన సమయంలో ఎరువులు విత్తనాలు యూరియా అందించి గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వమే రైతుల పండించిన పంటలను కొనుగోలు చేయాలని మొక్కజొన్న అయితే విపరీతంగా ధర 2400 నుండి 2500 వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వరి ధాన్యం కూడా 2500 ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పత్తి వేరుశనగ కంది ఇలా అనేక పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని బ్రహ్మసముద్రం రైతు విభాగం మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది.

## కొడికొండ పాత చెరువుకు గండి పరిశీలించిన సిపిఎం నాయకులు

చిలమత్తూరు, నవంబర్ 24 ప్రభాతవార్త


నీటమునిగిన పంటలను పరిశీలిస్తున్న నాయకులు

మండలంలోని కొడికొండ పాత చెరువులో ఏర్పడిన గండిని సిపిఎం నాయకులు రైతులతో కలిసి సోమవారం పరిశీలించారు. చెరువు గండి కారణంగా నీరు కిందనున్న పొలాల్లోకి చేరి మొక్కజొన్నతో పాటు పలు పంటలు నీటమునిగి భారీ నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్కుమార్ మాట్లాడుతూ చెరువు గండితో దాదాపు 100 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. రైతులు పలుమార్లు గండి ప్రమాదం గురించి ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందని విమర్శించారు. 15 ఏళ్లుగా ఇదే సమస్య కొనసాగుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం తీసుకోకపోవడం అత్యంత నిర్లక్ష్యమన్నారు. పంట నష్టంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేయాలని, చెరువును శాశ్వతంగా పునరుద్ధరించే చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేష్, సాగు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటరామప్ప, రైతు మంజు, బాలసుబ్రహ్మణ్యం, తిమ్మప్ప, అశ్వత్థప్ప, రాజప్ప, బాబు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తా

### -రాష్ట్ర మంత్రి నారా లోకేష్

లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త


మంత్రి నారా లోకేష్ను కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నట్లు ఆలయ చైర్మన్ రామానందన్ తెలిపారు. పుట్టపర్తిలో సత్యసాయి జన్మదిన వేడుకలకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్ను లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ జ్ఞాపికను మంత్రికి అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక క్షేత్రాలు ఈ ప్రాంతంలో ఉండడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.లేపాక్షి నందిఉత్సవాలపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. లేపాక్షిలో జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరవుతానని చైర్మన్కు తెలిపారు. అదేవిధంగా లేపాక్షి ఆలయ సందర్శనకు విచ్చేస్తున్న పర్యాటకుల సౌకర్యాలను మెరుగుపరచాలని మంత్రి సూచించారు.

## వారసత్వాన్ని సంరక్షించుకోవాలి

గుత్తి, నవంబర్ 24 ప్రభాతవార్త


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నేటి సమాజంలో కను మరుగవుతున్న పురాతన వారసత్వ సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాన్కర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ వారసత్వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రాజేశ్వరి, బాబాఫకృద్దీన్, శివ, పాల్గొన్నారు.

## ఐక్యత మార్చ్ను విజయవంతం చేయండి

గుంతకల్లు, నవంబర్ 24 ప్రభాతవార్త


ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా 25న తల పెట్టిన ఐక్యతమార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాస్తో కలిసి ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఉదయం 9.30 గంటలకు బీరప్ప సర్కిల్ నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్పటేల్ దేశ ఐక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసికెళ్లాలనే ఉద్దేశంతో యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యువకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జయ మారుతి, కేశవ, లింగేశ్వర్, చక్రపాణి, సాయికుమార్ పాల్గొన్నారు.

## ఆవులన్న గ్రామంలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచు రామ్మోహన్ చౌదరి

బెలుగుప్ప, నవంబర్ 24 ప్రభాతవార్త


రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

బెలుగుప్ప మండల కేంద్రంలోని ఆవులన్న గ్రామంలో సోమవారం పయ్యావుల సోదరులు ఆదేశాల మేరకు ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు వచ్చిన ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో బిపి, షుగర్, గుండెపోటు సంబంధించిన 100 మందికి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు. అనంతపురంకు చెందిన జిల్లాకు చెందిన వైద్యాధికారులు డా.రితీష్, డా.లిఖిత, సిబ్బంది పాల్గొన్నారు.

## అపిలేపల్లి లో రైతన్న మీకోసం కార్యక్రమం

కుందుర్పి, నవంబర్ 24, ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి

కుందుర్పి మండలం అపిలేపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన పథకాలు ,రైతులకు చేస్తున్న మంచి గూర్చి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. రైతులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి నిలయంలో వ్యాసరచన విజేతలకు బహుమతి ప్రధానం

పుట్టపర్తి రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త :


బహుమతి ప్రధానం చేస్తున్న హిమవాహిని రత్నాకర్

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్య సాయి శతజయంతి వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సోమవారం సాయంత్రం సాయి కుల్వంత్ సభ మండపంలో ట్రస్టు సభ్యులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మూడు దశలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు కర్తవ్యమే దేవుడు అనే అంశంపై, జూనియర్ కళాశాల మన రేపటి భవిష్యత్తు ఈరోజు చేసే దానిపై ఆధారపడి ఉంటుంది అనే అంశంపై, డిగ్రీకళాశాల ప్రపంచాన్ని మార్చుదానికి మిమ్మల్నిమీరు మార్చుకోండి. అనే అంశాలపై నిర్వహించారు. మొత్తం 4182 విద్యాసంస్థల నుండి 1,73.030 విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు నేటి సాయంత్రం బహుమతులు అందించారు. అనంతరం సత్యసాయి భజన గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రమేష్ గౌడ్ కు ఘనంగా సన్మానం

హిందూపురం నవంబర్ 24 ప్రభాతవార్త


సత్కరిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జోనల్ అధ్యక్షులు రమేష్ గౌడ్ వచ్చిన సందర్భంగా సోమవారం ఘనంగా సత్కరించారు. పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ కార్యాలయంలో దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అశోక్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలువల పల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ


కోటి సంతకాలను చేస్తున్న ప్రజలు

బెలుగుప్ప, నవంబర్ 24 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామంలో ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి ఆదేశాలతో ఆ గ్రామ సర్పంచు పెద్దన్న సీనియర్ నాయకులు త్రిలోక్నాథ్రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పిపిపి విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ వైద్య కళాశాలలే మంచిదని వారికి తెలియజేస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - వారం లోగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులతో కలిసి ఉద్యమం
### - ఆర్డిఓ వసంత బాబుకు వినతిపత్రం

కళ్యాణదుర్గం నవంబర్ 24 ప్రభాతవార్త


ఆర్డిఓ వసంత బాబుకు వినతి పత్రం అందజేస్తున్న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య


ఆర్డిఓ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతున్న తలారి రంగయ్య

కరువు జిల్లాగా పేరుగాంచిన అనంతపురం జిల్లాలో రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన మొక్కజొన్న కంది పంటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను అప్పుల భూమి నుండి గట్టెక్కించాలని తలారి రంగయ్య పేర్కొన్నారు. సోమవారం రైతు సమస్యలపై ఆర్డిఓ వసంత బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ప్రచారం తీసుకుంటే సరిపోదని నిజంగా కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను వెంటనే ఆదుకోవాలని, వారం రోజుల్లోగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోతే రైతులతో కలిసి రైతు ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుకు గిట్టుబాటు ధరలు లభించని సందర్భంలో ప్రభుత్వం రైతును ఆదుకోవడానికి మద్దతు ధర ప్రకటించడం జరుగుతుందని అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి పంట నష్టపోయిన సందర్భంలో తమకు గిట్టుబాటు ధరలు అడగడం లేదని కేవలం ప్రకటించిన మద్దతు ధరను అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సమయం మించిపోతే పంటలు రంగు మారడం, నాణ్యత లోపించడం లాంటి సమస్యలు ఏర్పడవచ్చని కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి డిమాండ్ చేశారు. అంతేకాకుండా అనంతపూర్ జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మారుస్తామని గొప్పలు చెబుతుంటారని, గతంలో ఎన్నడూ లేని విధంగా అరటి పంటకు కిలో కేవలం రూపాయి ధర పలుకుతోందని దీనివల్ల లక్షలు పెట్టుబడి పెట్టిన రైతన్న కుంగి కుదేలు అవుతున్నాడని అరటి రైతులను ఆదుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇప్పటికే గత ప్రభుత్వంలో ప్రారంభించిన కిసాన్ రైలు ద్వారా ఢిల్లీ బాంబే కలకత్తా లాంటి మహానగరాలకు అరటి పంటను తరలించి రైతులకు గిట్టుబాటు ధర కోసం కూటమి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అరటి రైతులు ఆరు బలం శ్రమించి పంట దిగుబడి ఆశాదనంగా ఉండటంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న అరటి రైతులు ధర పలకకపోవడంతో తీవ్ర మానసిక క్షోభకు గురి అవుతున్నారని ఆత్మహత్యలే శరణ్యమని రోదిస్తున్నారని అన్నారు. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్బుగా మార్చి ప్రయత్నం మాటలకే పరిమితం అయిందని, కనుక అరటి రైతులను మాత్రం ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ నాయకులు హనుమంత రెడ్డి, పలువురు రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

### - జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్, 24, ప్రభాతవార్త


అర్జీలు స్వీకరిస్తున్న జెసి మౌర్య భరద్వాజ్

అర్జీదారులు తమ సమస్యలపై ఎంతో నమ్మకంతో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి విచ్చేసి ఫిర్యాదులు ఇస్తుంటారని, వాటిపై నిర్లక్ష్యం వహించరాదని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసితో పాటు డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, ఎస్డిసి రామసుబ్బయ్యలు హాజరై ప్రజల నుండి 93 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.

03ATP24_03ATP24.qxd 24-11-2025 PM 11:45 Page 1



## బ్రహ్మ సముద్రం ప్రిన్సిపాల్ సస్పెన్షన్ ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

### - జెపిసి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

జెపిసి ఆధ్వర్యంలో బ్రహ్మ సముద్రం గుండె పోటుతో మృతి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులు, ప్రిన్సిపల్ కలిసి కలెక్టరేట్‌లో స్కూల్ లో జరిగిన పరిస్థితిని వివరించారు. విద్యార్థినికి గతంలోనే హార్ట్ సర్జరీ అయి గుండె సంబంధించిన వ్యాధి తో బాధపడుతున్న విద్యార్థిని గుండెపో టుతో మరణించింది దీనికి ప్రిన్సిపాల్‌ను బాధ్యురాలీని చేయడం సరైనది కాదని జెపిసి నేతలు కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. అక్కడే ఉన్న ఎపిసి పిలిపించి మాట్లాడటం జరిగింది. ఏపీసికి కూడా విద్యార్థిని తల్లిదండ్రులు ఏస్ ఓ కు ఏమి సంబంధం లేదు మా పాప గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబం ధిత వ్యాధితో బాధపడుతూ ఉండేదని తెలియజేశారు. అసలు సంబంధం లేని విషయాల్లో ప్రిన్సిపల్స్‌ను బాధ్యులను చెయ్యడం కరెక్టే కాదు, అన్నా రు. తక్షణమే సస్పె న్షన్ ఎత్తేసి తిరిగి విధులకు తీసుకోవాలని ఏపి జెపిసి సమగ్రశిక్ష ఉద్యోగుల ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కె.విజయ్ కోరారు.

## తక్షణమే న్యాయం చేయండి



మీకోసం కార్యక్రమంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

గతంలో పంచాయితీ కార్యదర్శి గ్రేడ్-5 నుంచి గ్రేడ్-6 ప్రమోషన్ లిస్ట్‌లో క్యాస్ట్ కేటగిబీని (సబ్ క్యాస్ట్ కేటగిరి) పొందుపరిచారు. కాని పంచాయితీ కార్యదరి ్శ గ్రేడ్-6 నుంచి గ్రేడ్-5 ప్రమోషన్ లిస్ట్‌లో క్యాస్ట్ కేటగిరి పొందు పరచలేదు. గ్రేడ్-5 ప్రమోషన్ లిస్ట్‌లో ఎస్సీ-బి వాళ్లకి ఒక్క పోస్ట్ కూడా కేటాయిం చలేదు. ఎందుకని అడగగా కేటగిరి-2కి 567 6.5శాతం=37 రిక్వైర్డ్ బట్ ఆల్ రెడీ గ్రేడ్-5లో 52 వర్కింగ్ సో అడిక్వెన్సీ సీల్డ్ అని సమాధానం ఇచ్చారు. కాని ఆ 52 మంది లిస్ట్ చూపలేదని ఎస్సీ సంఘాల జెఏసి అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు.

## ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న స్కూల్-కాలేజీ బస్సులపై అఖిల భారత యువజన సమాఖ్య ఆందోళన



కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో పలు ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ స్కూల్స్ -కాలేజీలు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, ఇన్సూరెన్స్, రూట్ పర్మిట్ లేకుం డానే బస్సులను నడుపుతున్న విషయం ఏఐవైఎఫ్ పరిశీలనలో బయట పడడంతో, విద్యార్థుల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) గంభీరంగా పేర్కొంది. ఈ సందర్భంగా వారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో మలోలాకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అనేక బస్సులు సక్రమమైన బ్రేక్, టైర్, సస్పెన్షన్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్‌ఎయిడ్ కిట్ వంటి మౌలిక భద్రతా సదుపాయాలు లేకుండానే రోడ్లపై నడుస్తుండటం, కొన్ని చోట్ల ఓవర్‌లోడింగ్, అనుభవంలేని లేదా సరైన లైసెన్సులు లేని డ్రైవర్లను నియమించడం వంటి విపరీతమైన నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చిందన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ..మొత్తం జిల్లాలో స్కూల్-కాలేజీ వాహనాలపై క్రమ పద్ధతిలో పరిశీలనలు నిర్వహించటం, ప్రత్యేక రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయటం అత్యవసరమని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ సురేంద్ర అశోక్ కుమార్ తేజ సింహ తదితరాలు పాల్గొన్నారు..

## రైతన్న మీకోసం కార్యక్రమం



రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు, రైతులు

నంబులపూలకుంట, నవంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని రైతన్న లందరినీ రారాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా రైతులకు వ్యవసా యంలో టెక్నాలజీ జోడించి, యాంత్రికరణ పాటిస్తూ ముఖ్యమంత్రి సూచించిన ఐదు సూత్రాలను పాటించి ఆయా పంటల్లో ఉత్పాదకత పెంచి అధిక దిగుబడి, అధిక ఆదాయం రైతులకు సమకూర్చే విధంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతన్నలకు అమలు చేస్తున్న పథకాలపై ఏవో లోకేశ్వర్ రెడ్డి, తశీల్దార్ దేవేందర్ నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రానున్న ఐదు సంవత్సరాల్లో రైత న్నను రారాజు చేయడం, రైతు కుటుంబాలను లక్ష్యంగా తీసుకొని రైతు ఆదా యం రెట్టింపు చేసేందుకు పలు పథకాలు, కార్యచరణలు అమలు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. రైతుకు వెసులుబాటు కల్పించే దిశగా నీటి భద్రత, డిమాండ్ ఆధార పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, పాడి రైతులకు అండ, పెట్టుబడులు పరిశ్ర మలు, తదితర వంటివి రైతులకు అందుబాటులోకి రానున్నట్లు రైతులకు పూర్తిసా ్థయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెదేపా మండలం క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్, తెదేపా నాయకులు మౌలా, రైతులు పాల్గొన్నారు.

## నైతిక విద్య, విలువలు, సామాజిక స్పృహ, చైతన్యం తదితర అంశాలపై మోటివేషన్ తరగతులు



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పీజీ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, అనంతపురం వారి నెల వారి సామాజిక కార్యక్రమాల నిర్వ హణలో భాగంగా సోమవారం మధ్యాహ్నాం 12.00 గంటలకు స్థానిక యస్.వి.డిగ్రీ కళాశాల 200మంది విద్యార్థిని, విద్యార్థులకు నైతిక విద్య, విలువలు, సామాజిక స్పృహ/ చైతన్యం తదితర అంశాలపై మోటివే షన్ తరగతులు నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న యస్.వి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి ప్రసాద్ మాట్లాడుతూ ..భావి భారత పౌరులైన యువత ప్రస్తుత సమాజంలో తమ దైనందిన జీవితాన్ని సక్రమ మార్గంలో గడిపేందుకు నీతి నిజాయితీ, సమగ్రత, గౌరవం, బాధ్యత, దయ వంటి నైతిక విలువలు మంచి వ్యక్తిత్వానికి నిర్మాణ ఇటుకలు. ఈ విలువలను నేర్చుకోవడం, ఆచరించడం ద్వారా, విద్యార్థులు జీవితాంతం వారికి బాగా ఉపయోగపడే సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు. సంస్థ చైర్మన్ శీలా జయరామప్ప, ప్రధాన వ్యక్త డి.గోవిందం ాజులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మనిషి తన జ్ఞానేంద్రియాలను, మెదడు, హృదయంను పరిశీలనాత్మాకంగా ఉపయోగించు కోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. చివరగా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి వందన సమర్పణ గావిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన కాలేజీ యాజమాన్యానికి ప్రిన్సిపాల్‌కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీనాథ్, తెలుగు లెక్చరర్ మురళి, సంస్థ కార్యదర్శి ప్రకాష్, సభ్యులు దివాకర్, ఆదిలక్ష్మి, నాగరాజేశ్వరి, శ్రీరాములు, రాజు, యన్.యస్.యస్ పిఓ జి.ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై దాడిలో ఆరు 6 మంది అరెస్టు అనంతపురం టు టైప్ సిఐ శ్రీకాంత్ యాదవ్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం టౌన్, సాయి నగర్ మూడవ క్రాస్ లో గల శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై దాడి చేసి ధ్వంసం చేసిన అడ్వకేట్ మొగలి సత్యనారాయణ రెడ్డి మరియు అతని అనుచరులు ఆరు మంది అరెస్ట్ చేసినట్లు టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు. నేరానికి ఉపయోగించిన 3 కార్లు, ఒక మోటార్ సైకిల్, మారణాయుధాలు అయిన 3 సుత్తెలు, 02 మచ్చు కత్తులు, 02 చెట్ల అడ్డాలు, 02 కట్టెలు స్వాధీనం చేసుకొని ముద్దాయిలు రిమాండ్ కు తరలించామన్నారు. ఆదివారం ఉదయం 9.30 గంటల సమయంలో అనంతపురం టౌన్, సాయి నగర్ 3 వ క్రాస్ లో గల శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై దాడిచేసి , ధ్వంసం చేసిన విషయం బెడుదల శ్రీలత, అడ్వకేట్ పిర్యాదు లో మొగలి సత్యనారాయణ రెడ్డి అతని అనుచరులు మారణాయుధాలతో దాడి చేసి హాస్పిటల్ లోకి అక్రమ ప్రవేశం చేసి హత్యాయత్నం చేసి బెదిరించినారని ఇచ్చిన పిర్యాదు మేరకు కేస్ రిజిస్టర్ చేసుకున్నామన్నారు. 2020 సంవత్సరం లో ఓల్డ్ పావని హాస్పిటల్ ఓనర్ గుత్తా పావని నుంచి . జె. శ్రీనివాస రావు, మొగలి సత్యనారాయణ రెడ్డి, . ఏ.రాఘవేంద్ర, 4. బెడుదల శ్రీలత అను వార్లు కొని శ్రీనిలయం ఫర్మ్ మీద రిజిస్ట్రేషన్ చేసుకొని, తర్వాత శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు 10 సం,, రాల లీజుకు ఇచ్చారు అందులో భాగంగానే శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఓనర్లు అయిన శ్రీనివాస రావు, రాఘవేంద్ర లు రెనోవేషన్ చేసుకొని త్వరలో ఓపెన్ చేసుకోవాలని అనుకుంటుండగా ఇందు లో ఓల్డ్ రెంటల్ పార్టనర్ అయిన మొగలి సత్యనారాయణ రెడ్డి దురుద్దే శంగా హాస్పిటల్ షేర్ ఇవ్వాలని ఆదివారం ఉదయం అతని అనుచరులతో మారణాయుధాలతో అక్రమంగా ప్రవేశించి, దౌర్జన్యం గా హత్యాప్ర యత్నం చేయగా ఇచ్చిన పిర్యాదు మేరకు కేస్ రిజిస్టర్ నమోదు చేయడ మైనది సోమవారం అడ్వకేట్ మొగలి సత్యనారాయణ రెడ్డి , హనుమంత రెడ్డి, సాయినాథ్ రెడ్డి, బోయ సీతారాములు, యువరాజ్, చంద్రశేఖర్, షాషావలి, నవీన్ వీరిని ప్రసన్నాయ పల్లి గేట్ వద్ద అరెస్ట్ చేసి, నేరానికి ఉపయోగి ంచిన 3 కార్లు, ఒక మోటార్ సైకిల్ మరియు మారణాయుధాలు అయిన 3 సుత్తెలు, 02 మచ్చు కత్తులు, 02 చెట్ల అడ్డాలు, 02 కట్టెలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు.



హాస్పిటల్ పై దాడి పల్పడిన 6 మంది అరెస్ట్

## అనంతపురం ఎంపీ ల్యాడ్స్ నిధులపై విచారణ జరపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

### - వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలు జరిగిందని ఫిర్యాదు



గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

గత వైసిపి ప్రభుత్వంలో అనంతపురం పార్లమెంట్ నియోజ కవర్గాల ఎంపీ నిధుల వ్యయంపైన చేపట్టిన పనులపైన తగిన విచారణ జరిపించాలని అనంతపురం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు ప్రత్యేకంగా సోమవారం ఫిర్యాదు చేశారు. కళ్యాణ్‌దుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బాల్యం రాజేష్ ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాలకు కేటాయించిన ఎంపీ నిధుల వ్యయంపైన, చేపట్టి పూర్తిచేసిన పనులపైన, 2019 నుండి 2024 వరకు విడుదల చేసిన ఎంపీ నిధులకు సంబంధించి పూర్తి సమగ్ర విచారణ జరిపించాలని రాజేష్ కోరారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో మాజీ పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య సిఫార్సు మేరకు శెట్టూరు మండలంలోని యాటకల్లు గ్రామంలో శ్రీరామ స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించిన మొత్తం నిధులను పనిని చేపట్టకుండానే డ్రా చేసుకున్నారని తెలిసింది. దీనిపైన కూడా పూర్తి సమగ్ర విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా మెజిస్ట్రేట్ అయినా కలెక్టర్‌ను సంప్రదించి, కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో కోరినట్లు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 26న విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు

### - డిఎస్‌డిఓ మంజుళ

అనంతపురం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస ్కరించుకుని జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు డిఎస్‌డిఓ మంజుళ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అథ్లెటిక్స్ లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీలను నీలం సంజీవరెడ్డి స్టేడియంలో బ్యాడ్మింటన్, ఓవర్‌లిఫ్టింగ్, పెన్సింగ్ పోటీలను ఇండోర్ స్టేడియంలోనూ, ఈ నెల 26న నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు డిసెంబర్ 12న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బహుమతులను అందిస్తారని ఆమె పేర్కొన్నారు.

## అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక



అండర్-14 క్రికెట్ జట్టుకు ఎంపికైన బాలికలు

అనంతపురం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14 బాలుర బాలికల జిల్లా జట్టును సోమవారం ఎంపిక చేశారు. ఆర్డిటి క్రీడా మైదానంలో క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు ఎస్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, లక్ష్మినారాయణలు పేర్కొన్నారు. బాలురు, బాలికలలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ కార్యదర్శి శ్రీనివాసులు, లక్ష్మి నారాయణ, శకుం తల, సుహాసినిలతోపాటు పిడిలు సునీల్, శరణ్, వేణు, గౌసియా, ఆనంద్, వెంకటేషులు, యమున, శ్యామల, ఛామంతి, నీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఏడిసిఏ కూటమి కార్యవర్గం అధ్యక్షునిగా శ్రీనాథ్

### - కార్యదర్శిగా యుగంధర్‌రెడ్డి ఎంపిక



శ్రీనాథ్



యుగంధర్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ నూతన కమిటీ ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కాక సోమవారం నామినేషన్లు స్వీకరించారు. అన్ని స్థానాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక కానుంది. అధ్యక్షునిగా శ్రీనాథ్, ఉపాధ్యక్షునిగా నూర్ మహ్మద్‌ఖాన్, కోశాధికారిగా మురళీకృష్ణ, కార్యదర్శిగా యుగంధర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా సర్దార్, కౌన్సిలర్‌గా అన్సర్‌ఖాన్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. 29న అధికారికంగా కమిటీని ప్రకటించనున్నారు.

## సత్తా చాటిన ఆంధ్ర బౌలర్లు - ఆధిక్యంలో ఆంధ్రజట్టు



ఆంధ్ర స్పిన్నర్లు లోహిత్, కార్తిక్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానంలో జరుగుతున్న బిసిసిఐ కూచ్ బెహార్ ట్రోఫీలో ఆంధ్ర భౌలర్లు సత్తా చాటడంతో ఆంధ్ర జట్టు ఆధిక్యం దిశగా వెళ్తోంది. రెండో రోజు ఆట మొదలు పెట్టిన ఆంధ్ర జట్టు 222 పరుగు లకు ఆల్ ఔట్ అయింది. అనంతరం బ్యా టింగ్ ప్రారంభించిన ఒడిస్సా జట్టును ఆంధ్ర స్పిన్నర్ల దాటికి 124 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఆంధ్ర భౌలర్లు ఏవిఎన్ లోహిత్ అద్భుతమైన భౌలింగ్‌తో నాలుగు వికెట్లు తీయగా మరో భౌలర్ సిద్దు కార్తిక్‌రెడ్డి 4, రాజేష్ 2 వికెట్లు తీశారు. రెండో ఫ్లింగ్స్‌ను ప్రారంభించిన ఆంధ్ర జట్టు 46 పరుగులు సాధిం చి రెండు వికెట్లు కోల్పోయింది. రెండోరోజు మా ్యచ్‌లను ఏడిసిఏ కార్యదర్శి భీమ లింగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మురళీకృష్ణ, మాజీ రంజీ జట్టు క్రీడాకా రులు షాబుద్దీన్, ఆర్డిటి గ్రౌండ్ హెడ్ మధు ఆచారి తదితరులు పర్యవేక్షిం చారు.

## రైతన్న మీసేవా కార్యక్రమం ప్రారంభం



ముఖ్యమంత్రి పంపిన సందేశాన్ని రైతులకు అందజేసిన అధికారులు

బుక్కరాయసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతన్న మీకోసం కార్యక్రమం బుక్కరాయసముద్రం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల యందు రైతన్న మీకోసం ఇంటింటి సర్వేకార్యక్రమం నిర్వహిం చినట్లు మండల వ్యవసాయాధికారి శ్యామసుందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతుసేవా కేంద్రం సిబ్బంది సమక్షంలో రైతులకు ఇంటి దగ్గర పథకాల గురించి వివరించడం జరిగినది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు పంపిన సందేహాన్ని రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఓ శ్యామసుం దర్‌రెడ్డి, పశు వర్ధకశాఖ అసిస్టెంట్ సర్జన్ గోవిందరా జులు, ఉద్యాన శాఖ అధికారి శైలజ, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 99 ఫిర్యాదుల స్వీకర సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జిల్లా పోలీస్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 24 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుండీ మొత్తం 99 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పిటీ షనర్లతో ముఖాము ఖీ మాట్లాడి వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నిర్ధేశిత సమయంలోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనంతపురం జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక సంకల్ప్ 2026ను అమలు చేయండి

### - ఇంటర్మీడియట్ జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి వెంకటరమణ నాయక్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉత్తీర్ణతా శాతాన్ని గణనీయంగా మెరుగుపర్చడానికి ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సంకల్ప్ 2026ను అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం నవంబర్ 24 నుండి 20 ఫిబ్రవరి 2026 వరకు 50 రోజులపాటు కొనసాగుతుందని ఇంటర్మీడియట్ జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి వెంకటరమణ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో అభ్యాస లోపాలను గుర్తించడం, వారికి వ్యక్తిగత శ్రద్ధను కలిగించడం, ముఖ్యంగా బి, సి కేటగిరీ విద్యార్థులకు ప్రత్యేక అకాడెమిక్ సహకారం ఇవ్వడం సంకల్ప్-2026 ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. అక్టోబర్ 2025లో నిర్వహించిన అర్ధవార్షిక పరీక్షల ఆధారంగా విద్యార్థులను ఎబిసిడి కేటగిరీలుగా విభజించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రీఫైనల్ పరీక్షలు డిసెంబర్ 15 నుండి 20 వరకు నిర్వహించబడతాయి. అనంతరం ఫిబ్రవరి 20, 2026 వరకు ప్రత్యేక రివిజన్ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కేర్‌టేకర్లు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు విద్యార్థుల ఫలితాలకు సంయుక్తంగా పూర్తి బాధ్యత వహించాలనే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. సంకల్ప్ 2026 అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరుగుతాయని ఇంటర్మీడియట్ విద్యాశాఖ విశ్వాసం వ్యక్తం చేసింది.

## గంగలకుంట పల్లెలో ఎస్ఎస్‌బిఎన్ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురంలోని గంగలకుంట పల్లెలో స్పెషల్ క్యాంప్ (2025-26) సోమవారం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యూనిట్- 2 ప్రోగ్రాం ఆఫీసర్ కె.భార్గవి, బి.రేష్మా పాల్గొన్నారు. స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా నేడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు సామాజిక సమస్యల గురించి అవగాహన కల్పించి, వారి వద్ద సమస్యలకు సంబంధించిన వివరాలు సేకరించారు. మధ్యాహ్నం భోజన విరామ తర్వాత వాలంటీర్లు తమ సర్వే ను కొనసాగించారు. గ్రామంలోని స్కూల్ విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత నియమాలను వివరించారు. సాయంత్రం 5 గంటల వరకు మొదటిరోజు కార్యక్రమం కొనసాగింది. మొత్తం 47 మంది అమ్మాయిలు, 3 అబ్బాయిలు ఈ సర్వే లో పాల్గొన్నారు.

## 77వ జాతీయ ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా ఎస్ఎస్‌బిఎన్ ఎన్‌సిసి బాలికల రక్తదానం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

77వ జాతీయ ఎన్‌సిసి దినోత్సవం పురస్కరించుకొని అనంతపురం నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ఎన్‌సిసి బాలికల బెటాలియాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. 60 మంది ఎన్‌సిసి విద్యార్థులు రక్తదానం చేసినట్టు 6 ఆంధ్ర ఎన్‌సిసి బాలికల అధికారి కోల్ ఎల్‌డి లోడ్రిగ్ తెలిపారు. రక్తదానం చేసే ప్రాణం దానం చేసినెట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ శిలివి రెడ్డి, సెక్రటరీ డా.కె.నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ డా.సి.సరిత, ఎన్ఎన్‌సిసి ఆఫీసర్ యమ్.జైను బేగం గారు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయండి

### - నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్

శింగనమల, నవంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, చేనేత మండల కార్యదర్శి చేనేత మధు పేర్కొన్నారు. సోమవారం పత్తి రైతుల రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల కేంద్రంలోని సచివాలయ అధికారి తిప్పేస్వామికి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల నుంచి పత్తి క్వింటాలుకు రూ.12వేలతో కొనుగోలు చేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేయడం జరిగిందని, కాని ప్రభుత్వం నుంచి ప్రోత్సా హం లేక గిట్టుబాటు ధర లేక ప్రతి సంవత్సరం పత్తిసాగు తగ్గుతోందన్నారు. ఎకరా పత్తి సాగుకు 35వేల నుంచి 40వేల వరకు పెట్టుబడి వస్తే కేవలం 3-4 క్వింటాలు దిగుబడి రావడం వల్ల రైతులకు పెట్టిన పెట్టుబడి రాక అప్పులుపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పంది ంచి రైతు సేవా కేంద్రం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్ర మం లో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, చికెన్ బాషా, మునిస్వామి, లలితమ్మ, రూప్లానాయక్, జయరామ్‌నాయక్, ముని,స్వామి, లలితమ్మ, జయరామ్‌నాయక్, ఆదెన ్న, రాధమ్మ, శివమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా రైతన్న మీకోసం వారోత్సవాలు

### - మండల వ్యవసాయ అధికారి శుభకర్

కూడేరు, నవంబర్ 24 ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కూడేరు మండలం వ్యాప్తంగా పలు గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలు సోమవారం 24 నుండి 29వరకు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు గ్రామస్థాయిలో పాల్గొంటారని, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి పంచ సూత్రాలను వివరించాలన్నారు.

## రైతుల ఇళ్ల వద్దకే ప్రభుత్వ పథకాల వివరాలు

### - ఏఓ ఎన్.అన్వేష్‌కుమార్



కరపత్రాలు ప్రదర్శిస్తున్న రైతులు

శింగనమల, నవంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇళ్ల వద్దకే వచ్చి ప్రభుత్వ పథకాల వివరాలు తెలిపేలా రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తోందని ఏఓ ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమ ంలో భాగంగా కరపత్రాలను విడు దల చేశారు. ఈ సందర్భంగా ఏఓ అన్వేష్‌కుమార్ మాట్లాడుతూ.. సోమవారం నుంచి ఈ నెలల 29వ తేది వరకు వ్యవసాయ, అనుబంధ సంఘాల శాఖల సిబ్బందిచే రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఇందులోభాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది రైతు లను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను అడిగి తెలుసుకుని లబ్దిపొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎంపిఈఓ ఉమా, మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుకల పల్లె గ్రామంలో ఎస్ఎస్‌బిఎన్ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహణ





స్పెషల్ క్యాంపులో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురంలోని ఇటుకల పల్లె గ్రామంలో ఎస్ఎస్‌బిఎన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్పెషల్ క్యాంప్ (2025-26) సోమవారం ఎస్ఎస్‌బిఎన్ ఎన్ఎస్ఎస్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డా.లీ.బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో అధ్యాపకులు డా.వెంకటేశ్వర రావు, సురేంద్ర స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో ప్రతి గ్రామంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ స్పెషల్ క్యాంపులో కార్యక్రమంలో భాగంగా నేడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు సామాజిక సమస్యల గురించి అవగాహన కల్పించారు. వారి వద్ద సమస్యలకు సంబంధించిన వివరాలు సేకరించారు. గ్రామంలోని స్కూల్ విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత నియమాలను వివరించారు. సాయంత్రం 5 గంటల వరకు మొదటిరోజు కార్యక్రమం కొనసాగింది. ఇటుకల పల్లె గ్రామంలో మొత్తం 32 మంది అమ్మాయిలు, 18 అబ్బాయిలు ఈ సర్వేలో పాల్గొన్నారు.

## 'సేవ ద్వార విద్య' నినాదంతో వ్యక్తిత్వ స్వభావాన్ని అభివృద్ధి చేయటమే లక్ష్యం

### - ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న వెల్లడి

### - నీలూరులో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం



.ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరంలో మాట్లాడుతున్న పిఓ అక్కులన్న



పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పనులు చేపడుతున్న వాలంటరీలు

పామిడి, నవంబర్ 24 ప్రభాతవార్త

'సేవ ద్వార విద్య' అనే నినాదంతో సమాజసేవతో విద్యార్థుల వ్యక్తిత్వం స్వభావాన్ని అభివృద్ధి చేయటమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం అని పిఓ అక్కులన్న పేర్కొన్నారు. పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండల పరిదిలోని నీలూరు గ్రామం నందు సోమవారం ఏర్పాటైన ప్రత్యేక శిభిరాన్ని కళాశాల ప్రిన్సిఫాల్ కృష్ణకుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచిస్తూ 'నేను కాదు నీవు' అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని సమాజానికి చాటిచెప్పాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. గ్రామంలో ఈనెల 30వ తేది వరకు జరుగనున్న ప్రత్యేక శిభిరంలో మొక్కలు నాటడం, వీధులను శుభ్రం చేస్తూ మట్టితో గుంతలను పూడ్చటం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహణ కల్పించటం, మూడ నమ్మకాలను నమ్మవద్దని మత్తు పదార్థాలతో జీవితాలను అతలాకుతలం చేసుకోవద్దని వాటికి వ్యతిరేకంగా అవగాహనను పెంపొందించటం, అక్షరాస్యతను పెంచటం, బాల్య వివాహాల కారణంగా ఉత్పన్నమయ్యే అనర్ధాలను తెలియజేయటం వంటి కార్యక్రమాలను చేపట్టడటం జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిఫాల్ కృష్ణకుమార్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో అలవడిన సేవా దృక్పదం, నాయకత్వ లక్షణాలు, బృందాల్లో ముందుకు దూసుకెళ్ళే శక్తి సామర్థ్యాలు విద్యార్థులకు జీవితాంతం ఉపయోగపడుతాయని తెలిపారు. గ్రామంలో ప్రజారోగ్యాల పరిరక్షణ వారి జీవన ప్రమాణాలను మెరుగుపచటం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. చరిత్ర అధ్యాపకులు బి.వి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజికసేవ వ్యక్తిత్వ వికాసం పెంపొందించటం వారి విద్యాభ్యాస సమయంలో సమాజానికి సేవ చేయటానికి జాతీయ సేవా పథకం ఒక అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. సమాజసేవ సామాజిక సమస్యలపై అవగాహన, పౌర భాద్యత వంటి అంశాలపై విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ అనుభవాన్ని ఇస్తుందంటూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యశిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకుని సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ నాయకత్వ లక్ష్యణాలను పెంపొందించుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలని ఈనేపద్యంలో సామాజిక బాద్యతను విస్మరించరాదని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటరీలు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, ముళ్ళకంపలు, రాళ్ళను తొలగించి పరిసరాల పరిశుభ్రత పనులను చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించండి



వినతిపత్రం అందజేస్తున్న విబి భాస్కర్, తదితరులు

అనంతపురం కల్చరల్, నవంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్‌లో జిల్లా కలెక్టర్‌కు పలు అంశా లపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల సమగ్ర కుల జనగణనను తక్షణమే నిర్వహించాలని, ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులన్నింటినీ తెలుసుకునేలా మొత్తం వివరాలను సమగ్రంగా సేకరించాలని కోరారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా సమగ్రంగా కులగణన జరిపించాలని, రాజ్యా ంగ సవరణ చట్టం ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వే షన్లను ఏ, బీ, సీ, డీ, ఈలుగా వర్గీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి, జిల్లా యువజన అధ్యక్షుడు జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, యువజన నాయకుడు గౌతమ్, కోటి రామాంజి, శివ ప్రసాద్ ఆచారి, శంకర్ గౌడ్, గురు, శోభనాచారి, మల్లికార్జున్ గౌడ్, జయా చారి, చిట్టేకార శీను, బీసీ యువ నాయకులు సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

CHANGE OF FATHER NAME

I, JUJARE VENKATA SURESH BABU S/O JUJARE SIVA SANKAR RAO, FLAT NO. 404 NISHKALA RESIDENCY, ARAVIND NAGAR II CROSS, ANANTAPURAMU, ANANTAPURAMU DIST. ANDHRA PRADESH. CHANGING MY FATHER NAME FROM J SIVANAKAR RAO (OLD NAME IN SSC) TO JUJARE SIVA SANKAR RAO (NEW NAME)

CHANGE OF NAME

I, Shaik Nabi Sab, S/o Shaik Peera Sab, Residing at 9/555, Uppara Street, Gooty, Anantapur District, Andhra Pradesh - 515401, India, do hereby declare that I have changed my name and shall hereafter be known as *Hakeem Nabi sa* for all purposes.

04ATP24_04ATP24.qxd 24-11-2025 PM 11:50 Page 1



# రాయలసీమ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే

## - కొండమ నాయుని పాలెంలో రైతన్న మీకోసంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, నవంబరు 24 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఏ ముఖం పెట్టుకుని రైతుల దగ్గరికి వెళ్తున్నారని చెప్పడంపై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కదిరి రూరల్ మండలం కొండమనాయుని పాలెంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరుగుతూ రైతులను పలకరిస్తూ పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపట్ల ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకబడ్డారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొఖం పెట్టుకొని రైతుల దగ్గరికి వెళ్తున్నము రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చినటువంటి హామీ మేరకు రెండు విడతల్లో నిధులు విడుదల చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి బతుకు అంతా అబద్దాలనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. రైతాంగం ఆలోచన చేసుకోవాలి, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో చెరువుల అన్నిటికి నీళ్లు అందించామన్నారు. కుప్పం, పుంగనూరు, పులివెందులకు కదిరి ద్వారా నీళ్లు ఇచ్చామని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తల దించుకోవాలన్నారు. రాయలసీమ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ ప్రాంతంలో దుర్భరమైన పరిస్థితులు ఒకప్పుడు నెలకొన్నాయని రైతులు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కానీ ఈ రోజు ఆ పరిస్థితులు లేవన్నారు. కృష్ణా జలాలతో రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇచ్చిన మనసున్న గొప్ప నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి, రాము నాయక్, వ్యవసాయ శాఖ ఏడిఏ సనావుల్లా, కదిరి వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల గూర్చి మాట్లాడే అర్హత చంద్రబాబు ప్రభుత్వానికి లేదు..!

## - గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నా పట్టడంలేదు - ఏం మోహం పెట్టుకొని రైతన్న-మీకోసం కార్యక్రమం చేస్తున్నారు? - పండ్ల తోటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, నవంబరు 24 ప్రభాతవార్త

వ్యవసాయం, రైతుల గూర్చి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రకృతి వైపరిత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునే ప్రయత్నం కూడా చేయడంలేదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ఏం మోహం పెట్టుకొని ఇప్పుడు రైతన్న-మీకోసం అంటూ రైతుల వద్దకు వెళుతున్నారని ప్రశ్నించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అంటేనే ఈ ప్రభుత్వానికి పట్టడంలేదని చంద్రబాబు వ్యవసాయం దండగని నాడు, నేడూ భావిస్తున్నారని విమర్శించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైందని పంటలకు గిట్టుబాటు ధరలేక, ప్రకృతి వైపరిత్యాలతో నష్టపోయినా పరిహారం అందక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇదివరకు టన్ను 25వేల రూపాయలు పలికిన అరటి నేడు రెండు, మూడు వేల రూపాయలకు అమ్ముకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. అరటి రైతుల పరిస్థితి అరణ్య రోధనగా మారిందని గతంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలో ప్రత్యేకంగా కిసాన్ రైలును ఏర్పాటు చేసి దుబాయ్ లాంటి దేశాలకు కూడా లక్షల టన్నుల అరటి ఇతరత్రా ఉద్యాన పంటలను ఎగుమతి చేసి రైతులకు గిట్టుబాటు కల్పించారన్నారు. ఉద్యాన పంటలకు కోట్లాది రూపాయలు బీమా సాయం అందిందని నేడు అలాంటి సౌకర్యం లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉల్లి రైతుల ఆత్మహత్యలు జరిగాయని విమర్శించారు. పత్తి రైతులు క్వింటాల్ 4వేలకు కూడా అమ్ముకోలేక పోతున్నారన్నారు. ప్రభుత్వం మద్దతు ధరను 7వేల రూపాయలకు పైగా ప్రకటించినా మద్దతు ధరతో కొనగోలు పరిస్థితులు లేవని రాష్ట్రంలో ఎక్కడా సీసీఐ కొనగోలు కేంద్రాలు తెరవలేదని వాపోయారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చే పరిస్థితి లేదని మిర్చి రైతుల పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉందన్నారు. రైతులు వేరుశెనగకు బదులుగా మొక్కజొన్న, కందులను అధికంగా సాగు చేశారని మొక్కజొన్న 4.5 లక్షల ఎకరాల్లో రికార్డుస్థాయిలో సాగైందన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రభుత్వం మొక్కజొన్నకు 2,400 రూపా యలు క్వింటాల్‌కు ప్రకటించి చేతులు దులుపు కుం దని ఒక్క క్వింటాల్ కూడా కొనలేదన్నారు. రైతులు గత్యంతరంలేని పరిస్థితు ల్లో 1,400 నుంచి 1,600 రూపాయలకు అమ్ముకో వాల్సి వస్తోందన్నారు. రబీలో అత్యధికంగా సాగుచేసే పప్పుశెనగ రాయితీ విత్తనం కూడా ఈ ప్రభుత్వం అందించలేదన్నారు. రైతులకు బీమా, పంట నష్టం ఊసే లేదని అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి 20వేలు ఇస్తామని 15నెలలకు గాను కేవలం 10వేల రూపాయలు ఇచ్చిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ధరల స్థిరీకరణ నిధి ఊసే లేదని ఒక్క పంటను కూడా మద్దతు ధరతో కొనగోలు చేయలేద న్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభు త్వంలో వై.ఎస్.జగన్మో హన్‌రె డ్డి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆర్‌బీకేలను తీసు కొనివచ్చి వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది గ్రామస్థాయిలోనే రైతు లకు అందుబాటులో ఉంచి సకాల ంలో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందలు అందిస్తూ, మద్దతు ధరతో పంటలను కొనగోలు చేసి, శాస్త్ర, సా ంకేతికతను అందుబాటులోకి తెచ్చి, భూసార, విత్తన, ఎరువుల పరీక్షల కోసం నియోజకవర్గానికో వైఎస్సార్ అగ్రి ల్యాబులు ఏర్పాటు చేశారని వివరించారు. చంద్రబాబుకు వంతుపాడిన అమరావతి రైతులు సైతం నేడు ఆయన్ను నిలదీస్తున్నారని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈడిగ ప్రసాద్, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్ కుమార్, అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, నాయకులు ఎం.బసవరాజు, హావళిగి భరత్‌రెడ్డి, బి.ఆసీఫ్, డిష్ సురేష్, పచ్చిరవి, బషీర్, చిన్నభీమా తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్ రైల్వే డివిజన్లో పాడుబడ్డ స్విమ్మింగ్ పూల్ .

## 5 సంవత్సరాలు దాటకుండానే కూలడానికి సిద్ధంగా ఉన్న బిల్డింగ్ - దృష్టి పెట్టని విజిలెన్స్ అధికారులు

గుంతకల్ రైల్వే నవంబర్ 24.ప్రభాతవార్త

గుంతకల్లు రైల్వే డివిజన్లో పనిచేసే ఉద్యోగుల ఆరోగ్య విషయంలో దృష్టిలో ఉంచుకొని గుంతకల్ రైల్వేడివిజన్లో రైల్వే ఇన్స్టిట్యూట్ నందు 2021 లో అప్పటి అధికారులు స్విమ్మింగ్ పూల్ రైల్వే ఉద్యోగస్తుల కొరకు ఏర్పాటు చేశారు. ఈ స్విమ్మింగ్ పూల్ వలన రైల్వే ఉద్యోగస్తుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని,బరువు తగ్గడం, గుండె ఆరోగ్యము మెరుగుపడటం మరియు ఒత్తిడి తగ్గించడం రైల్వే ఉద్యోగస్తులు కుటుంబీకుల మానసిక స్థితిని మెరుగుపరచడం మరియు ఆందోళన తగ్గించడం మరియు రక్త పోటు, చెడు కొలెస్ట్రాలను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని అప్పు టి అధికారులు వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు పని చేస్తున్న గుంతకల్ అధికారులు వాటి మరమ్మత్తులను మరిచారు. రైల్వే డివిజన్ అధికారుల యొక్క భార్యా పిల్లల వారి యొక్క ఆరోగ్యం పైన దృష్టి పెట్టి గత కొద్ది రోజుల క్రితం లక్షల్లో ఖర్చు పెట్టి నూతనంగా మరమ్మత్తులు చేపట్టి అందంగా రంగులు దిద్ది ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు స్విమ్మింగ్ చేసిన తర్వాత స్టీమ్ బాత్, కండరాల నొప్పులు ఉన్నవారికి వాటర్ ప్రెజర్ తో నొప్పులు పోగొట్టడానికి ఒక ఒక గదిని ఎన్నో సౌకర్యా లతో వారు ఏర్పాటు చేసుకున్నారు . అయితే అదే రైల్వేలో పని చేసే ఉద్యోగుస్తుని స్విమ్మింగ్ పూల్‌లో దుర్వాసన, ఎప్పుడు పడిపోతుందో అంటూ దర్శనమి స్తున్న బిల్డింగులు ముళ్ళ పొదలు, కాలు పెట్టడానికి కూడా చోటు లేని స్విమ్మింగ్ పూల్ సాధారణ రైల్వే ఉద్యోగికి ఇలాంటి స్విమ్మింగ్ పూల్. రైల్వే ఉద్యోగస్తుల కుటుం బం పిల్లల విషయంలో అధికారులు



అధ్వానం ఉన్న సామాన్య ఉద్యోగస్తుని స్విమ్మింగ్ పూల్



మెరుగులు దిద్దుకున్న అధికారుల స్విమ్మింగ్ పూల్

చిన్నచూపు చూస్తున్నారు. రైల్వే అధికారులు ప్రతి దినం వారి ఆరోగ్య విషయంలో షటిల్, టెన్నిస్ లాం టి క్రీడల కోసం ప్రతినిత్యం అక్కడికి వెళుతున్న అటుపక్క ఏముంది అం టూ చూడకపోవడం గమనార్హం. అధికారులు కొత్త పనులపై శ్రద్ధ చూపుతు కేవలం కమిషన్ కే పని చేస్తున్నారంటూ రైల్వే ఉద్యోగస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి స్విమ్మింగ్ పూల్‌ను రైల్వే అధికారులు మెరుగుపరిచి వచ్చే వేసవికాలం లో అయిన రైల్వే ఉద్యోగస్తుల మరియు వారి కుటుంబం పిల్లల ఆరోగ్య పరిరక్షణ కొరకు స్విమ్మింగ్ పూల్ ను మరమ్మతు చేసి రైల్వే ఉద్యోగస్తులు ఉన్నత అధికారులను వేడుకుంటున్నారు. స్విమ్మింగ్ పూల్ మరమ్మతులు పూర్తి అయ్యేవరకు రైల్వే ఉద్యోగస్తుల కుటుంబం, వారి పిల్లలకు వారంలో ఒకసారి అధికారుల స్విమ్మింగ్ ఫుల్ ను వాడుకోవడానికి అవకాశం కల్పించండి . అంటూ ఉద్యోగస్తులు అధికారులను విన్నవించుకుంటున్నారు.

# మీది రెడ్ బుక్.. మాది భారత రాజ్యాంగం

## వైసిపి ఇన్చార్జ్ దీపిక - కేసులకు బెదిరేది లేదన్న ప్రశాంత్

హిందూపురం నవంబర్ 24 ప్రభాతవార్త

హిందూపురంలో అధికార పార్టీ రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తుంటే తాము భారత రాజ్యాంగ అనుసరించి చట్టపరంగా ఎదుర్కొంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల పార్టీ కార్యాలయం పై టిడిపికి చెందిన 50 మంది దాడులు చేసి ధ్వంసం చేయడమే కాకుండా మా పార్టీకి చెందిన వారిపైనే అక్రమంగా కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా పార్టీలో చురుగ్గా ఉన్న నాయకుల గొంతు నొక్కే కార్యక్రమం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఇదే క్రమంలో తమ పార్టీకి చెందిన బ్రాందీ షాప్ నిర్వాహకులు ప్రశాంత్ గౌడ్ పై ఎక్సైజ్ అధికారి అక్రమ కేసులు పెటారని ఎవరి ప్రోద్బలంతో ఇది జరిగిందని ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కు ఆ అధికారికి మధ్య జరిగిన సంభాషణ ఆడియో టేపులను మీడియా ఎదుట విడుదల చేశారు. అనంతరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ తన షాపుపై ఎక్సైజ్ పోలీసులు అక్రమ కేసు పెట్టడమే కాకుండా తాను అంగీకరిస్తూ సంతకం చేయాలని చెప్పడంతో తాను ప్రశ్నించానని అన్నారు. ఎవరిని నిందించక పోయినప్పటికీ ఎవరి ఒత్తిడి వల్ల ఎక్సైజ్ అధికారి తనపై కేసు నమోదు చేయించారని ప్రశ్నించారు. ఏ తప్పు చేయకపోయినా వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. అధికార పార్టీకి ఇది మంచి పద్ధతి కాదని, వ్యక్తిగతంగా టార్గెట్ చేయరాదని కోరారు. దీనికి సంబంధించి తన ఫోన్ లో మాట్లాడిన ఆడియో టేపులను



విలేకరులతో మాట్లాడుతున్న దీపిక



వేధింపులు వివరిస్తున్న ప్రశాంత్

ఆయన సాక్ష్యంగా చెప్పారు. కేసులకు, బెదిరింపులకు భయపడే వాడి ని కానని ఇలాంటివి ఇంతకుముందే చాలా ఎదుర్కొన్నానని చెప్పారు. వైయస్ జగన్ వెంటే జీవితాంతం ఉంటానని స్పష్టం చేశారు. రాష్ట్ర బీసీ సెల్ జోనల్ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులపై అధికార కూటమి ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోం దని విమర్శించారు. సందర్భంగా పలు ఉదాహరణలను వివరించారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని లేని భవిష్యత్తులో ప్రజల నుంచి తగిన గుణపాఠం వస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు మధు మతి రెడ్డి, నాగమణి, బీసీ సంఘం నాయకులు శ్రీకాంత్ గౌడ్, వైసీపీ ఫ్లోర్ లీడర్ ఆసిఫ్, పార్టీ కన్వీనర్లు రాము, రామకృష్ణారెడ్డి, నిస్సార్, శ్రీరామ రెడ్డి పలువురు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, నవంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్రానికి అభివృద్ధి సూచికలైన గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్‌లు పేర్కొన్నారు. మండలంలోని రజాపురం గ్రామంలో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 32 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నూతన పంచాయతీ కార్యాలయం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఈ మేరకు ఇంటింటా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, వ్యవసా యాధికారి ముస్తాక్అ హమ్మద్, మార్కెట్ యార్డుచైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



నిర్మాణాలకు ఎమ్మెల్యే జయరాం శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

# మడకశిర బైపాస్ కెనాల్ విషయంలో చర్యలు వేగవంతం చేయండి

## హంద్రీనీవా కాలువ మరమ్మతుల నిధులు విడుదల చేయండి - మంత్రి నిమ్మలకు ఎం.ఎస్.రాజు వినతి

మడకశిర టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త.

మడకశిర బైపాస్ కెనాల్ విషయంలో చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటివనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి మడకశిర శాసన సభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. ఈ మేరకు మంత్రి నిమ్మలను ఏపీ సచివాలయంలోని తమ ఛాంబర్ లో ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం సమర్పించారు. మడకశిర నియోజకవర్గంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన బైపాస్ కెనాల్ విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలని, అవసరమైన చర్యలు తీసుకుని పనులు మొదలుపెట్టాలని మంత్రిని కోరారు. బైపాస్ కెనాల్ కు సంబంధించిన పూర్తి వివరాలను మంత్రికి అందజేశారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువల మరమ్మతులకు సంబంధించిన పనుల పురోగతి వివరాలను మంత్రికి అందించారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులు, నిధులు విడుదల పెండింగ్ వివరాలను మంత్రికి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గాలికొదిలేసిన హంద్రీనీవా మరమ్మతులు వేగంగా జరుగు తున్నాయని మంత్రికి తెలిపారు. నిధులను విడుదల చేయించాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. మడకశిర బైపాస్ కెనాల్ విషయాన్ని వేగవంతం చేస్తామని, హంద్రీనీవా కాలువ మరమ్మ తుల నిధులు విడుదల చేసేం దుకు చర్యలు చేపడతామని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.



నీటి వనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు.

# మడకశిర ఆణిముత్యం మా దీపిక

మడకశిర టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త.

అంధమహిళల టి20 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ శ్రీలంక లో జరిగిందని నేపాల్ దేశంపై ఘన విజయం సాధించిన భారత జట్టుకు నా శుభాకాం క్షలు అంటూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి జట్టు కెప్టెన్ దీపికకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం చరవాణి ద్వారా పాత్రికేయులతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమలు తిప్పే స్వామిలు మాట్లాడుతూ: శ్రీలంక దేశం లో నేపాల్ క్రికెట్ జట్టుపై భారత క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక జట్టు టోర్న మెంట్ గెలిపించడం భారతదేశానికి చారిత్రక విజయాన్ని అందించడం గర్వకారణమన్నారు.

మీ ఆత్మవిశ్వా సానికి నీ మనోధైర్యానికి పట్టు సడలని నీ సంకల్పానికి యావత్తు దేశం సెల్యూట్ చేస్తుందన్నారు.ఒకే మాట ఒకే అడుగు అన్న విధంగా టీం మొత్తాన్ని ఒకే తాటిపైకి తెచ్చి జట్టును విజయతీ రాలకు చేర్చిన టీం రథసారథి మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హేమావతి గ్రామపంచాయతీ తంబళ్ల హట్టి గ్రామానికి చెందిన ఆణిముత్యం దీపిక కావడం ఎంతో గర్వకారణం అన్నారు. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన కెప్టెన్ దీపిక ఆట తీరు చూసి మా మడకశిర మురిసి పోతుంది అని అన్నారు ఆమె రాక కోసం మడకశిర ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురు చూ స్తున్న మన్నారు.ఈ దేశానికి ఒక ఆణి ముత్యాన్ని అందించిన దీపిక తల్లిదండ్రులు చిత్తమ్మ తిమ్మప్పల కునా ప్రత్యేక అభినం దనలు పేర్కొన్నారు. ప్రపంచం అ సాధ్యం అనుకున్న విజయాని సుసాధ్యం చేయ డంలో మా మడకశిర ముద్దు బిడ్డ దీపికకు నా ప్రత్యేక నమస్కారాలని పేర్కొ న్నారు. ప్రపంచ పటంలో ఎక్కడో మడకశిర మారుమూలలో ఉన్న మడకశిరను ఏకంగా ప్రపంచానికే పరిచ యం చేసిన దీపిక సేవలు కొనియాడాలంటే అక్షరాలు సరిపోవని భావో ద్వేగంతో పేర్కొన్నారు. మడకశిర ప్రజలు నీకు ఏమిచ్చి నా రుణం తీరదు .నీవు రాసిన ఈ చారిత్రక విజయం నీకే సాధ్యమని వారు కొనియాడారు. అనంతరం అనంతరం కౌన్సిలర్ నాగేంద్ర సుభద్ర దీపికకు శుభాకాంక్షలు తెలిపారు.



దీపికకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

# మేయర్ తన సొంత డివిజన్ ని కూడా అభివృద్ధి చేయలేకపోయాడు

## నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి - డిజీ లక్ష్మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే - గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు రానున్న రోజుల్లో నగరాన్ని ఏపీలో నెంబర్ I గా నిలబెడుతాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా

అనంతపురం నవంబర్ 24 ప్రభాతవార్త

నగర మేయర్ వసీం తన సొంత డివిజన్లో కూడా గతదేళ్లలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోలేకపోయారని.. తాము అధికారంలోకి వచ్చాక రూ.40 లక్షలతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరంలో ఆయన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. అంబేద్కర్ భవన్ సమీపంలోరూ. 22 లక్షలతో సిసి రోడ్డుకు భూమికి చేశారు. అనంతము రూ.32 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్డుకు రోడ్డును ప్రారంభించారు. ఆ తర్వాత డిజీ లక్ష్మీ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ డిజి లక్ష్మి పథకం కింద, పట్టణ పేద మహిళలు నడిపే 10,000 కియోస్కల ద్వారా దాదాపు 20 రకాల ప్రభుత్వ సేవలు అందిస్తారన్నారు. ఈ సేవల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, ధృవపత్రాలు పొందడం వంటివి ఉంటాయన్నారు. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, తక్కువ ఖర్చుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందు బాటులోకి వస్తాయని చెప్పారు. నగరంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మేయర్ తన సొంత డివిజన్ కి ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. 30 ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ కు పరిష్కారం చూపిస్తున్నామని.. వర్షం కారణంగా చెత్త తరలింపు కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం అన్నారు. ఇక్కడ పూర్తిస్థాయిలో చెత్తను తొలగించి పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో నగరంలో అభి వృద్ధి పనులు జరుగుతున్నా యని... రానున్న రోజుల్లో ఏపీలో అనంతపురం నగరాన్ని నెంబర్ వన్ గా నిలుపుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ బాలస్వా మి, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, బెస్త పవన్ కుమార్, రంగాచారి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు పూల భాష, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనంసింహ, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, రాజారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుమహిళ నాయకులు వడ్డే భవాని, లక్ష్మీనాయుడమ్మ, టిడిపి నాయకులు సరిపూటి శ్రీకాంత్, మణికంఠ బాబు, కాయగూరల శ్రీధర్, నారాయణస్వామి యాదవ్, ఈడిగ నాగభూషణం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ, ఎంపిలు

# తప్పుడు ఆరోపణలపై చట్ట పరంగా చర్యలు

## ఆడియో టేపుల్లో వాయిస్ నాది కాదు - ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య

హిందూపురం నవంబర్ 24 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తనపై చేసిన తప్పుడు ఆరోపణలతో పరువు నష్టం కలిగిందని దీనిపై న్యాయ సలహా తీసుకొని చట్టపరంగా వారిపై కేసులు పెడతానని హిందూపురం ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ దుర్గయ్య ఘాటుగా స్పందించారు. సోమవారం ఉదయం వైసిపి నాయకులు సిఐ పై ఆరోపణలు చేయడంతో దీనికి కౌంటర్ గా సాయంత్రం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

హిందూపురంలో తమపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని అలా ఉండి ఉంటే.. వైసీపీకి చెందిన వారి సూర్య వైన్స్ లో నెలకు 1 కోటి 37 లక్షల రూపాయల వ్యాపారం జరిగేదా అని ప్రశ్నించారు. ఏడాదిగా ఎలా ంటి ఆటంకం లేకుండా అన్ని షాపుల లాగే వారు కూడా వ్యాపారం చేసుకున్నారని, తమపై ఒత్తిళ్లు ఉంటే షాపు తెరిచిన నెలలోపే మూసి వేయించేవారమని స్పష్టం చేశారు. ఈనెల 16న ఈ వైన్ షాప్ నుంచి లేపాక్షి చెందిన వ్యక్తి 11 మద్యం బాటిల్లను తీసుకెళ్తూ తమకు పట్టుపడ్డాడని విచారించగా అధిక ధరకు అమ్మేం దు కు తీసుకెళ్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. అతని వద్ద దొరికిన మద్యం బాటిల్లను సంబంధిత షాపుకు ఇచ్చిన మద్యం బాటిళ్లను టెక్నికల్ గా పోల్చి చూడగా ఆధారాలతో సహా సరిపోయాయని చెప్పారు. అందుకే కేసు పెట్టామని అన్నారు. మరోవైపు తన పేరుతో వారు విడుదల చేసిన ఆడియో టేపుల్లో వాయిస్ తనది కాద ని తీవ్రంగా ఖండించారు. ఏదో కాల్ నెంబర్ల లిస్టులో నా నెంబర్ పెట్టి దాని బ్యాక్ డ్రాప్ లో తాను మాట్లాడినట్టు క్రియేట్ చేశారని ఇదో కట్టు కథ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తులను వదిలి పెట్టేది లేదని చట్టపరంగా చర్యలు తీసుకుంటానని సిఐ స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న సిఐ లక్ష్మీ దుర్గయ్య

# ఎన్ సి సి భవితకు దిక్సూచి

మడకశిర టౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త.

చదువుతోపాటు సేవ చేయాలని ఆకాంక్ష ఉన్న భవిష్యత్తులో రక్షణ రంగాల వైపు వెళ్లాలన్న కోరిక ఉన్న ఉద్యోగాలకు చదువుతోపాటు అదనపు అర్హతలతో సులభంగా ఉద్యోగం సంపాదించాలన్న లక్ష్యం ఉన్న నేషనల్ కాండేట్ కార్ప్స్ ( ఎన్ సి సి ) వారికి వరంగా మారుతుందని శ్రద్ధ ఇంటెలెక్చువల్ ప్రిన్సిపల్ తెలిపారు . సోమవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అమరాపురం బస్టాండ్ వరకు శ్రద్ధ ఇంటెలెక్చువల్ స్కూల్ విద్యార్థులు పోలీస్ శాఖ అధికారులతో కలిసి విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనం తరం అమరాపురం బస్టాం డులో మానవహారంగా ఏర్పడి ఎన్సిసి ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శ్రద్ధ ఇంటెలెక్చువల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# పార్టీకి మూల స్తంభాలు కార్యకర్తలే మరింత కష్టపడి పని చేయండి..

## క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన - ఎమ్మెల్యే, ఎంపీ అంబికాను ఘనంగా సత్కరించిన నూతన కమిటీ సభ్యులు - భవిష్యత్ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే

అనంతపురం నవంబర్ 24 ప్రభాత్వార్త

క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులే.... పార్టీకి మూల స్తంభాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎంపికై ప్రమాణ స్వీకారం చేసిన నగరంలోని 5 క్లస్టర్ ఇంచార్జ్ చేపల హరి, కో క్లస్టర్, యూనిట్, కో యూనిట్, బూత్ కమిటీ సభ్యులు అర్బన్ టిడిపి కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. వారికి పదవులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో క్లస్టర్ చేపల హరి, కో క్లస్టర్ ఇస్మాయిల్, యూనిట్ ఇంచార్జులు పెద్దమారెప్ప, తాటి మధు, ఓంకార్ రెడ్డి, కరీం, టిడిపి జిల్లా నాయకుడు రాయల్ మధు, కన్వీనర్లు మహబూబ్ ఖాన్, సోమశేఖర్, వడ్డే దలవాయి కుమార్, శ్రీనివాసులు, కో యూనిట్లు రామకృష్ణ, వెంకటేష్, బాబా ఫక్రుద్దీన్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఇప్పటివరకు మీ కష్టం వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇకపై మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీని బలోపేతం చే యాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని.. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు మహమ్మద్ జునైద్, నాగభూ షణం, ఉమాదేవి, జమీర్ భాష, గుణశేఖర్, శ్రీనివాసులు, వంశీ, నారాయణ చౌదరి, రాజేష్, సలీం, మహమ్మద్ రఫీ, కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్, వడ్డే వెంకటేష్, మారెక్క, హరిత, హరికృష్ణ, రమేష్ బాబు, వీరాంజనేయులు, బాబా ఫక్రుద్దీన్ అన్వర్, సంజీవ్ కుమార్, రామాంజనేయులు, రెహమాన్, లహరి, సురేష్, కో బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎంపిలను సన్మానిస్తున్న క్లస్టర్ ఇన్‌చార్జ్ లు